
# అనాథప్రేత సంస్కారం

దూరి వెంకటరావు



అవతారం మామయ్యకి అస్వస్థతగా ఉందన్న ఉత్తరం అందుకుని యలమంచిలి బయలుదేరాను.

గుమ్మంలో అడుగు పెట్టానో, లేదో అత్తయ్య వచ్చి ఆప్యాయంగా పలకరించి లోపలకు తీసుకెళ్లింది.

మామయ్య కాస్త కోలుకున్నట్లుగా ఉంది. మంచం మీద కూర్చుని ఎవరితోనో మాట్లాడుతున్నాడు. నన్ను చూసి చిరునవ్వు నవ్వి కుశల ప్రశ్నలు వేశాడు. అమాటా ఈమాటా అయ్యాక అతడి ఆరోగ్యం గురించి అడిగాను.

"బ్లడ్ ప్రెషర్ ఎక్కువగా ఉందట. మందులు పనిచేయాలంటే తినే పదార్థాల్లో ఉప్పు బాగా తగ్గించాలన్నాడు డాక్టరు" సమాధానంగా అత్తయ్యే అంది.

అవతారం మామయ్యని చూస్తే నాకు జాలి వేసింది. పప్పులో ఆవకాయ పచ్చడి ఉంటే తప్ప అతగాడికి ముద్ద దిగదు. పులుసు, కూర విధిగా ఉండాలి. మరిప్పుడు జిహ్వ నెలా అదుపులో ఉంచుకుంటాడో ...?

మామయ్యకు నిమ్మళంగా ఉండటంతో మరునాడు సంచి సర్దుకున్నాను. అయితే మరో నాలుగు రోజులు ఉండమని అత్తయ్య ఒత్తిడి చేయడంతో ఆవిడ మాట కాదనలేక ప్రయాణం వాయిదా వేసుకున్నాను. చిన్నప్పుడెప్పుడో ఓమారు ఆ ఊరు వెళ్లినట్లు గుర్తు. మళ్లీ ఇన్నేళ్లకి! పరిచయస్థు లెవరూ లేకపోవడంతో విసుగుగా ఉంది. కాలం నత్తనడక నడుస్తోంది. పొద్దస్తమానమూ ఇంట్లో కూర్చోలేక గడప దాటాను.

సాయంత్రం అయిదవుతోంది. శీతకాలపు పొద్దులో సూర్యుడు వడివడిగా పడమటి కొండలవైపు నడక సాగిస్తున్నాడు. రోడ్డు వారన ఉన్న చిన్న హోటల్లో టీ తాగి డబ్బుల కోసం జేబులోకి చేయి పోనిచ్చాను. అంతలో నలుగురు వ్యక్తులు నా దగ్గర కొచ్చి, "అనాథ ప్రేతకి దహన సంస్కారాలు చేయాలనుకుంటున్నాం. మీకు తోచిన సహాయం చేయండి!" అంటూ రహదారి పక్కన పడుకున్న శవాన్ని చూపించారు.

హోటల్ వా డిచ్చిన చిల్లర వాళ్లు పట్టుకొచ్చిన పళ్లెంలో పడేసి రోడ్డెక్కాను.

అప్రయత్నంగా నా దృష్టి మృతదేహం మీద పడింది. నా గుండె ఝల్లుమంది. నవనాడులూ స్తంభించిపోయాయి. కళ్లు నులుముకుని దీక్షగా చూశాను. 'రామం మాష్టారు!' ఈ లోకంతో నా కిక సంబంధం లేదన్నట్లు ప్రశాంతంగా నిద్రపోతున్నారు. ఆయన చుట్టూ అర్ధలూ, పావలాలూ చెల్లా చెదురుగా పడున్నాయి. రామం మాష్టారు, నేను కలిసి ఏడేళ్లు పని చేశాం. నాకు తెలిసినంతవరకు మరిక్కడి కెందుకొచ్చినట్లు? ఈ దిక్కుమాలిన చా వేమిటి?

విషయం ఆరా తీశాను.

"బస్సులో గుండెపోటొచ్చి గుడ్లు తేలవేస్తూ ఉంటే హాస్పటల్‌లో చేర్పించమని చెప్పి కండక్టరు ఈయన్ని ఇక్కడ దింపేశాడు. మేము డాక్టరు దగ్గరకు తీసుకెళ్దామని అనుకుంటూ ఉండగానే శ్వాస ఆగిపోయింది. ఇతని సంబంధీకు లెవరైనా వస్తారేమో నని ఇంతవరకు ఎదురుచూశాం. ఎవరూ రాకపోవడంతో మేమే అంత్యక్రియలు జరిపించాలని నిర్ణయించుకున్నాం. మీకుగాని ఈయన తెలుసా?" అని అడిగారు అక్కడున్నవాళ్లు.

నా పెదవులు విడలేదు.

మాష్టారి ముఖం చూస్తూ ఉంటే గతం కళ్ల ముందు మెదిలింది.

**   **   **

వేసవి సెలవుల అనంతరం స్కూళ్లు తెరిచారు.

బదిలీల మీద ఉపాధ్యాయులు త లోచోటు నుండి వచ్చి మా బడిలో చేరారు. నాకు లాంగ్ స్టాండింగ్ కానందున బదిలీ ప్రసక్తి రాలేదు. కొత్తగా చేరిన ఉపాధ్యాయుల మనస్తత్వాల్ని అవగాహన చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాను.

విరామ సమయంలో ఉపాధ్యాయులంతా స్టాఫ్ రూమ్‌లో చేరి పిచ్చాపాటీ మాట్లాడుకుంటున్నారు.

ఒకరి గురించి మరొకరు తెలునుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

కాంపోజిషన్లు దిద్దుతూ ఓ చెవి అటు పారేశాను.

"మీరు ఫ్యామిలీని ఎప్పుడు తీనుకొస్తారు?"

శేషాచలం మాష్టారి ప్రశ్నకు మాష్టారి ముఖం కారెట్ దుంపలా మారిపోయింది. భృకుటి ముడిచి, "నా కుటుంబ విషయాలు మీ కనవసరం!" అంటూ మండివడ్డారు.

అనూహ్యమైన అతని నమాధానానికి దెబ్బతిన్నట్లయిపోయారు శేషాచలం మాష్టారు.

రామం మాష్టారు మా అందరిలో పెద్దవాడవటంచేత ఆయన ఏమన్నా నర్దుకుపోయేవాళ్లమే తప్ప ఘర్షణకు దిగేవాళ్లం కాదు. అయితే ఆయన మనస్తత్వం మా కెంతో వింతగా ఉండేది. ఆయన అలవాట్లు చాలా చిత్రంగా ఉండేవి. బడికి వచ్చేటవ్పుడు స్టీలు ఫ్లాస్కుతో కాఫీ తెచ్చుకుని అందరి ముందు కప్పులోకి వంచుకుని తాగేవారు. నిత్యం స్కూలుకు ఫ్లాస్కుతో హాజరవడంతో అకతాయి కుర్రవాళ్లు అతనికి 'ఫ్లాస్కో మాష్టారు' అని నామకరణం చేసేశారు. గుండె కోసి చూసినా ఆయనలో కనికర మనేది కానవచ్చేది కాదు. హోంవర్కు చేయని విద్యార్థుల్ని ఎన్నో రకాలుగా దండించేవారు. తొడపాశం పెట్టడం, మోకాళ్ల మీద కూర్చోబెట్టడం, గుంజీలు తీయించడం, గోడ కుర్చీలు వేయించడం లాంటి రకరకాల శిక్షల్ని అమలు జరిపేవారు. రామం మాష్టారు పిల్లల్ని కఠినంగా శిక్షిస్తున్నారని తల్లిదండ్రులు ఫిర్యాదు చేయని రోజంటూ లేదు.

ఆయనకు ఆలు బిడ్డలున్నారని వినడమే తప్ప ఎవరూ ఒక్కనాడు కూడా ఆయన వద్దకు వచ్చిన పాపాన పోలేదు. ఒంటరిగా ఉండి వండుకుతింటూ ఉండేవాడు.


ఒకమారు దొడ్లో స్నానం చేస్తూ బావి దగ్గర కాలు జారి పడ్డారు. మేమంతా వరుగున వెళ్లి ఆయన్ని మెల్లగా లేవదీసి హాస్పటల్‌లో చేర్చాం. కుడిచేతికి ప్లాస్టరు వేశారు. ఆ స్థితిలో కూడా అయినవాళ్లెవరూ రాకపోవడంతో అంతా ముక్కు మీధ వేలు వేసుకున్నారు. వంతులవారీగా మా ఇళ్లకు రామం మాష్టార్ని భోజనానికి ఆహ్వానించాం.

ఇలా ఉండగా ఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్షలకు ఇన్విజిలేటర్‌గా చోడవరం వెళ్లవలసి వచ్చింది. ఇదివరకు రామం మాష్టారు పనిచేసిన ఊరది.

పరీక్షలయ్యేంతవరకు తనింట్లో ఉండమని గురునాథం మాష్టారు బలవంతం చేశారు. భార్య పుట్టింటికి వెళ్లడం వలన అతడు ఒంటరిగా ఉంటున్నాడు. అతని అభ్యర్థనను తోసిపారవేయలేక నరే నన్నాను. గురునాథం ఏ విషయం మీదనైనా అనర్గళంగా మాట్లాడగలడు. అతని మాటలు వింటూ ఉంటే నమయం తెలిసేది కాదు. మాటల నందర్భంలో రామం మాష్టారి ప్రసక్తి వచ్చింది.

"ఇదివరకు రామం మాష్టారు ఇక్కడ పని చేశారు కదూ!" అడిగాను ఉండబట్టలేక.

"ఔను, పదేళ్లు పనిచేశారు. ఇప్పు డెలా ఉన్నారు?" ఎదురు ప్రశ్న వేశాడు గురునాథం. అతడి కంఠంలో ఆదుర్దా వ్యక్తమవుతోంది.




"బాగానే ఉన్నారు. ఈమధ్య నూతిగట్టు మీద జారి పడటంతో కుడి చేయి విరిగింది."

"పావం, పెళ్లాం పిల్లలు ఉండీ ఒంటరి జీవితం గడపవలసి వస్తోంది!" సానుభూతి కురిపించాడు గురునాథం.

నాలో ఉత్సుకత పెరిగింది. అతడి ద్వారా రామం మాష్టారి గురించి మరిన్ని వివరాలు సేకరించాలనిపించింది. అయితే నేను నోరెత్తవలసిన పని లేకుండానే అతడు చెప్పుకుపోతున్నాడు.

శ్రోత నయ్యాను నేను.

** ** **

రామం మాష్టారు భార్యా బిడ్డల్ని తీనుకొచ్చారన్న వార్త క్షణాల మీద ఊరంతా పాకింది. ఆయనకు పెళ్లయి మూడేళ్లయినా కుటుంబాన్ని తీనుకురావడం అదే ప్రథమం.

మాష్టారి శ్రీమతిని చూసేందుకు అమ్మలక్కలు పోగయ్యారు.

ఎర్రని శరీర ఛాయ, గుండ్రటి ముఖం, కాటుక దిద్దిన కళ్లు, చక్కని పలువరున, నన్నటి నడుము, నల్లగా తుమ్మెదలా నిగనిగలాడే వంకుల జుట్టు, ఆకాశపు కలర్ పాలియస్టర్ చీర, మ్యాచింగ్ బ్లౌజులో దేవకాంతలా కనిపించిందామె. ఇంత అందాల రాశి రామం మాష్టారి భార్య అంటే ఎవరూ నమ్మరు.

అందరితో ఎంతో కలుపుగోరుతనంగా మాట్లాడి వారి మెప్పును పొందింది అలివేణి. నిముషాల మీద వారి స్నేహాన్ని చూరగొన్నది.

నెలసరి నరుకులు పట్టుకొచ్చి స్టోర్ రూమ్‌లో ఉంచి తాళం పెడుతున్న భర్తను చూసి, తొలిసారిగా విస్తుపోయింది అలివేణి. ఆయన మనస్తత్వం ఆమెకు అయోమయంగా తోచింది. ఏరోజు కా రోజు కాఫీ, పంచదార, పప్పులు చిన్న చిన్న పొట్లాలు కట్టి ఆమెకిచ్చేవాడు. మగడి ప్రవర్తనకు దిగ్భ్రమ చెందింది అలివేణి.

ఆమె ఆశ్చర్యపోవడం చూసి, "మన నంసారం దుబారా కాకుండా ఉండాలని నే నిలా నీకు నరుకులు తూచి ఇస్తున్నాను. వాటితోనే దినం గడుపుకోవాలి" అన్నారు రామం మాష్టారు.

ఏమిటీ మనిషి? ఇతన్ని ఎలా అర్థం చేనుకోవాలి? ఇంట్లో నరుకులు వాడుకోటానికి కూడా ఇల్లాలికి స్వేచ్ఛ లేదా? తను దుబారా చేస్తానని ఎందుకనుకుంటున్నాడు? అన లిలాంటి వ్యక్తులు లోకంలో ఎక్కడైనా ఉంటారా?

భర్త కునంస్కారాన్ని చూసి ఛీదరించుకుంది అలివేణి. తన తలరాతకు తనలో తను నిందించుకుంది.

రామం మాష్టారు బడిలో ఖాళీ దొరికితే చాలు, ఓమారు ఇంటికెళ్లి వస్తూ ఉండేవారు. కొత్త కాపురం ... పెళ్లాం మీద మోజుతో ఆమెను వదల్లేక అలా చేస్తున్నా డనుకున్నారంతా. అందుకే అతని చర్యకు ఎవరూ అడ్డు తగలలేదు.

"నమస్కారం మాష్టారు!" అన్నాడు నారాయణమూర్తి లేచి నిలబడి. అత డా ఊళ్లో హోమియో వైద్యుడు. చంటివాడికి కడుపులో నెప్పిగా ఉందని కబురు చేస్తే వచ్చాడు.

అప్పుడే బడి నుండి వచ్చిన రామం మాష్టారు అతడివంక మింగేసినట్లు చూసి, నమాధాన మివ్వకుండా లోపలకు నడిచారు.

మాష్టారి ప్రవర్తనకు చిన్నబుచ్చుకున్న ముఖంతో, "వస్తానమ్మా! నే నిచ్చిన మాత్రలు మూడు పూటలా వెయ్యి!" అంటూ వెళ్లిపోయాడు నారాయణమూర్తి.

"చూడు, అలివేణీ! భర్తగా నే నీ రోజు నుండి నీకు కొన్ని ఆంక్షలు విధిస్తున్నాను. వాటికి లోబడి నువ్వు మెలగాలి!" భార్యవంక అనుమానంగా చూస్తూ అన్నారు రామం మాష్టారు.

"ఆంక్షలా? దేనికి? నే నిప్పు డేం చేశానని? బాబుకి ఒంట్లో బాగోలేకపోతే వైద్యుణ్ని పిలిచాను.

ఇందులో నేను చేసిన నేర మేమిటో నా కర్థం కావడంలేదు !" అనహనంగా వలికింది అలివేణి.

"వరాయి మగవాళ్లతో నువ్వు మాట్లాడకూడదు. నా ఆజ్ఞ లేకుండా గడవ దాటడానికి వీల్లేదు. న్వతంత్రించి ను వ్వేవనీ చేయకూడదు" అంటూ అక్కడనుండి వెళ్లిపోయారు రామం మాష్టారు.

భర్త అభీష్టం మేరకు వ్యక్తిత్వాన్ని చంపుకుంటూ రోజులు నెట్టుకొస్తోంది అలివేణి. ఏదో ఒక రోజు అతను మారకపోతా డా అనుకుని ఆ శుభ ఘడియ కోసం ఎదురుచూడసాగింది.

రాను రాను పెనిమిటి ప్రవర్తన శ్రుతిమించి రాగాన వడటంతో ఆమె బతుకు మరీ భారమైపోయింది.

'భార్యా రూవవతీ శత్రుః' అని తలచిన రామం మాష్టారు అర్ధాంగి మీద అనుమానంతో బయటకు వెళ్లేటప్పుడు వీధి తలుపు తాళం వేయడం మొదలుపెట్టాడు.

'ఇదేం వని?' అని అలివేణి నోరు మెదిపితే చేయి చేసుకోసాగాడు.

మనసులోని బాధను మరొకరితో వంచుకోడానికి కూడా వీలు లేకపోవడంతో జీవితం నరకప్రాయంగా తోచిం దామెకు. నాలుగు గోడల మధ్య బందీ కావడంతో విముక్తి కోసం ఆమె మనను పెనుగులాడింది. అంతే! ఉన్నట్లుండి ఒకరాత్రి భర్త నిద్రిస్తున్న నమయంలో పిల్లలతో మాయమయింది అలివేణి.

అప్పటి నుండి రామం మాష్టారికి ఒంటరి జీవితం ప్రారంభమైంది.

పుట్టింటి కెళ్లిపోయిన అర్ధాంగిని రప్పించుకోడానికి రకరకాల మార్గాల్ని అన్వేషించాడు.

కొండవాళ్లను ఆశ్రయించాడు.

కొండ దేవరను ఆరాధించాడు.

జ్యోతిష్కులను నంప్రదించాడు. గ్రహశాంతులు జరిపించాడు.

గుళ్లూ, గోపురాలు దర్శించాడు.

తల నీలాలు నమర్పించుకున్నాడు.

డబ్బును మంచినీళ్లలా ఖర్చు చేశాడు.

అతడి బలహీనతల్ని ఎందరో సొమ్ము చేనుకున్నారు.

అయితే ఇ వేవీ అలి మననును మార్చలేవని ఆలన్యంగా తెలునుకున్నాడు.

భరణం కోసం భార్య కోర్టు కెక్కితే బతుకు బయటవడుతుందని ఐచ్ఛికంగా జీతంలో నగభాగం నహధర్మచారిణి కివ్వడానికి గుట్టుగా ఒప్పందం కుదుర్చుకున్నాడు.

రామం మాష్టారు అవివేకంతో మూర్ఖంగా ప్రవర్తించి జీవితంలో ఎన్నో మధుర క్షణాలకు దూరమయ్యారు మరెన్నో చేదు అనుభవాల్ని చవిచూశారు. అవన్నీ అతని గుండెను బండగా మార్చేశాయి. అతడిలో జాలి, కరుణ, క్షమ లాంటివి పూర్తిగా మృగ్యమైపోయాయి. అందుకే పిల్లల్ని అంత కఠినంగా శిక్షించగలుగుతున్నారేమో!

కొన్నాళ్లకు ఆ ఊరు నుండి నాకు బదిలీ అవడంతో దాదావు ఆయన గురించి పూర్తిగా మరచిపోయాను. తిరిగి ఇన్నేళ్ల తరువాత అతడి నీ స్థితిలో చూడటంతో నా మనను నిశ్శబ్దంగా రోదించింది. కొరివి పెట్టేందుకు కొడుకులుండి అనాథ ప్రేతగా మిగిలిపోయాడు.

నా ఆలోచనలు పూర్తిగా తెగక ముందే ఆయన భౌతిక కాయాన్ని ఎత్తేందుకు ముగ్గురు వ్యక్తులు అక్కడకు చేరారు నాలుగో భుజం కోసం ఎదురుచూస్తూ.

అప్రయత్నంగా భుజం అందించాను నా వంతు కర్తవ్యంగా!

★

## నీతి ఆరోగ్య కవచంకూడానట !

నిజాయితీని మించిన వరం లేదంటున్నారు థామస్ జఫ్ఫర్సన్. ఆ విషయాన్ని ఆధునిక ఆరోగ్య వరిశోధకులు కూడా అంగీకరిస్తున్నారు. నీతిమంతులైన అధికారులు ఆ నియమనిష్ఠల్లేని వారికంటే బాధ్యత లెన్ని ఉన్నా అంతగా ఒత్తిడికి లోనుకాకుండా చాలా ఆనందంగా ఉంటారుట.

పైగా భయాందోళనలు, విరోధాలు, ప్రతికూల భావాలకు దూరంగా ఉంటారట కూడా.

